క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్, ఇతర ప్రాంతాల్లో మరమ్మతులు కారణంగా పట్టణంలో రెండో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.రామకృష్ణ శుక్రవారం తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు నిమిత్తం కైకలూరు మండలం కొల్లేరు గ్రామాల్లో ఉదయం ఏడు నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని గుడివాడ విద్యుత్‌శాఖ ఈఈ కె.రామకృష్ణ శుక్రవారం తెలిపారు. పెంచికలమర్రు, పెదకొట్టాడ, చినకొట్టాడ, రాజుల కొట్టాడ, పందిరిపల్లిగూడెం, కొల్లేటికోట, లక్ష్మీపురం, శృంగవరప్పాడు, గుమ్మళ్లపాడు, జంగంపాడు, వడ్లకూటితిప్ప, గోకర్ణపురం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఘనంగా పద్మాల అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



పమిడిముక్కల: గుర్రాల్లంకలో టీటీడీ, భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ పద్మాల అంకమ్మతల్లి, గణపతి, పోతురాజుస్వామి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా జరిగింది. పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఆలయం వద్ద గుడివాడకు చెందిన భక్త బృందం కోలాట ప్రదర్శన, భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు

గుడివాడ టౌన్: భారతీయ ఇంజినీర్‌గా గుర్తింపు పొందిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద జరిగింది. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వేశ్వరయ్యను యువ ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకుని దేశానికి సేవ చేయాలని క్లబ్ సభ్యులు అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎం.శివరామకృష్ణ, కార్యదర్శి కోనా రామారావు, కోశాధికారి కె.రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా శ్యామశాస్త్రి జయంతి

గుడివాడ టౌన్: శ్రీ శ్యామ కృష్ణ గాన సభ, శ్రీ త్యాగ బ్రహ్మ వైభవ ప్రకాశ సభ సంయుక్త ఆధ్వర్యంలో సంగీత త్రిమూర్తుల్లో ఒకరైన శ్యామశాస్త్రి జయంతోత్సవాలు గురువారం రాత్రి జరిగాయి. స్థానిక సత్యనారాయణపురం ఉపద్రష్ట వెంకట శాస్త్రి బ్రాహ్మణ సత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ హరికథకులు వెంకట సింహాచల శాస్త్రిచే శ్రీ కామాక్షి వైభవం హరికథా కాలక్షేపం నిర్వహించారు.

విత్తన కిట్ల తయారీ

ముదినేపల్లి రూరల్: ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి మండలంలోని బొమ్మినంపాడులో విత్తన కిట్ల తయారీని శుక్రవారం చేపట్టారు. మాగాణి భూముల్లో భూసారాన్ని పెంచేందుకు తొలకరి వర్షాలు పడిన సమయాల్లో ప్రకృతి సేద్యానికి సంబంధించిన విత్తనాలు చల్లి పచ్చిరొట్ట పైర్లను సాగు చేసేందుకు 26 రకాల విత్తనాలు సంబంధిత అధికారులు సరఫరా చేశారు. ఈ విత్తనాలతో ప్రకృతి వ్యవసాయ ఎన్‌ఎఫ్‌ఏ మధు, ఎంటి కాంతమ్మ, మండల ఇన్‌చార్జి గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో కిట్ల తయారీని చేపట్టారు. ఈ కిట్లను తక్కువ ధరకే రైతులకు అందజేసి, భూసారాన్ని పెంపొందిస్తామని సిబ్బంది తెలిపారు. కిట్లు అవసరమైన రైతులు మండల ఇన్‌చార్జిని సంప్రదించవచ్చన్నారు. ఐసీఆర్పీలు సుధాకర్, అనూష పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులకు శిక్షణ

కైకలూరు: భారత ఎన్నికల సంఘం ప్రతిపాదించిన చట్టాలు, నిబంధనలను ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంటు ప్రిసైడింగ్ అధికారులు పూర్తిగా అవగాహన చేసుకుని సార్వత్రిక ఎన్నికలను నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఆర్ఓ) కె.భాస్కరరావు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ, ఏపీఓలకు ఆటపాక వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మొత్తం నాలుగు గదుల్లో బ్యాచ్‌లుగా ఉదయం, మధ్యాహ్నం శిక్షణ అందించారు. స్థానిక అసిస్టెంటు రిటర్నింగ్ ఎన్నికల అధికారి, కైకలూరు తహసీల్దారు ఎస్.పోతురాజుతో కలిసి ఆయన మాట్లాడుతూ మొదటి రోజు 270 మంది, రెండో రోజు 250 మందికి పోలింగ్ నిర్వహణలో తీసుకునే జాగ్రత్తలపై శిక్షణ ఇస్తున్నామన్నారు.

మార్మోగిన రామనామస్మరణ

కైకలూరు: శ్రీరామనామస్మరణతో వేమవరప్పాడు శుక్రవారం మార్మోగింది. సీతారామలక్ష్మణ, ఆంజనేయ,శిఖర, ద్వారపాలక, జీర్ణోద్ధరణ, పునః ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గుర్రాజు, వెంకటేశ్వరరావు, గోవర్ధన్‌రావు, గోవిందరాజు, వసంతరావు, నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారానికి ప్రజల మద్దతు

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఎన్నికల ప్రచారం శుక్రవారం స్థానిక 28వ వార్డులోని వాంబే కాలనీ, 35వ వార్డులలో జరిగింది. గడప గడపకు ప్రచారం చేస్తూ కొడాలి నాని ముందుకు సాగారు. వీధి వీధిలో ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ ఆయనను అనుసరించారు. యువత గజమాలతో కొడాలి నానిని సత్కరించారు. వార్డు ప్రముఖులు, పార్టీ శ్రేణులు వెంట రాగా నాని ప్రతిఒక్కరినీ పలకరించుకుంటూ ప్రచారం ముమ్మరం చేశారు. మహిళలు హారతులు పలుకుతూ పూలవర్షం కురిపిస్తూ ఆయన వెంట నడిచారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తమకు చేసిన మేళ్లను ప్రజలు కొడాలి నానికి వివరించడం ఈ ప్రచారంలో ప్రత్యేకత. తామంతా జగన్ వెంట ఉంటామంటూ మహిళలు పెద్ద సంఖ్యలో నానికి పూలవర్షం కురిపించారు. వార్డులో అవ్వాతాతలతో ముచ్చటిస్తూ ప్రభుత్వ పింఛన్లు అందుతున్నదీ లేనిదీ ఎమ్మెల్యే తెలుసుకున్నారు. తమకు రైతు భరోసా, పింఛన్లు అందుతున్నాయని వృద్ధులు నానికి వివరించారు. వాంబే కాలనీలోని మిఠాయి కార్ఖానాలో ఓట్లు అభ్యర్థిస్తూ హల్వా తయారు చేయడాన్ని ఆయన పరిశీలించారు. స్వయంగా పంజా తిప్పుతూ తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని శివారు ప్రాంతాలలో అభివృద్ధికి రూ.26 కోట్లు మంజూరయ్యాయని, పనులు టెండరు దశలో ఉన్నాయన్నారు. దనియాల పేట, వాంబే కాలనీ, ఇందిరానగర్ కాలనీ తదితర శివారు ప్రాంతాల అభివృద్ధికి ఈ నిధులు వినియోగిస్తారన్నారు. పనులు పూర్తయితే ఈ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల సమస్య పూర్తిగా తొలగిపోతుందన్నారు. ఇప్పటికే గడప గడపకు తాగునీటి సౌకర్యం కల్పించారు కనుక ప్రజలకు ఏ విధమైనా సమస్యలు ఉండబోవన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు హయాంలో ఏ రోజూ పేదల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని కొడాలి అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్‌చార్జిలు, అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.



ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



ఎమ్మెల్యే కొడాలి నానిని గజమాలతో సత్కరిస్తున్న యువత

ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదించాలి

మండవల్లి: ఏపీకి స్వర్ణయుగం తెచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండవల్లిలోని 5, 10 వార్డులలో నాలుగో రోజు శుక్రవారం గుడ్‌మార్నింగ్ మండవల్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా ప్రజారంజక పాలన చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ మెండా ఝాన్సీ, సురేష్, వైస్ ఎంపీపీ అగస్తీ ఆదివిష్ణు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బి.యేసోబురాజు, నాయకులు, ముంగర మల్లికార్జునరావు, బొమ్మన బోయిన గోకర్ణ, పెరుమాళ్ల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు గుడివాడ సత్యప్రసాద్, ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, మాజీ ఎంపీపీ ముంగర గోపాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు ఝాన్సీ పాల్గొన్నారు.



మండవల్లిలో ఎమ్మెల్యే డీఎన్నార్‌ను స్వాగతిస్తున్న దృశ్యం

వైఎస్సార్ సీపీ జెండాను రెపరెపలాడించాలి

తోట్లవల్లూరు: రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేయటం ద్వారా వైఎస్సార్ సీపీ జెండాను రెపరెపలాడించాలని ఆ పార్టీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని గరికపర్రు సాయిబాబా కల్యాణ మండపం ప్రాంగణంలో వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు, కార్యకర్తల సమావేశం శుక్రవారం రాత్రి జరిగింది. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో కలిసి సింహాద్రి చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సహకారంతో పామర్రు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చంద్రశేఖర్‌రావు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా తనకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా కైలే అనిల్‌కుమార్‌కు ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు.

మోసకారి చంద్రబాబుని నమ్మొద్దు

14 ఏళ్ల పాటు అధికారంలో ఉండి ఏ రోజూ పేదల గురించి ఆలోచించని చంద్రబాబు, నేడు అబద్ధపు హామీలు, మోసపూరిత మాటలతో గారడీ చేసేందుకు తోడేళ్లతో కలిసి వస్తున్నాడని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పామర్రులో తాను ఇల్లు కట్టుకుంటే దానిని కూడా విమర్శించే నీచ స్థాయికి చంద్రబాబు దిగజారాడని ఎద్దేవా చేశారు. బడుగు, బలహీనవర్గాలకు మరింత మంచి జరగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరావును, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, ఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ రాజేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ రావు తనయుడు రామ్‌చరణ్, ఉయ్యూరు మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ జంపాన పూర్ణిమ, సర్పంచ్‌లు వెంకటేశ్వరరెడ్డి, గంగాభవాని, హేమలత, నరసింహశర్మ, ఉదయభాస్కర్, రమేష్, ఎంపీటీసీ సభ్యులు మధు బాబు, లతీఫ్ పాల్గొన్నారు.



గరికపర్రులో మాట్లాడుతున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావు, ఎమ్మెల్యే అనిల్‌కుమార్

కొల్లేరు ప్రాంతాల అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

కైకలూరు: కొల్లేరు గ్రామాల సమాగ్రాభివృద్ధి జీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెంచికలమర్రు, వడ్లకూటి తిప్ప గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాంతానికి వచ్చిన సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొల్లేరు ప్రాంత బిడ్డకు ఎమ్మెల్సీ కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు. మాట నిలబెట్టుకుంటూ టీడీపీలో వివక్షకు గురవుతున్న తనకు ఎమ్మెల్సీ కేటాయించారన్నారు. దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని కొల్లేటికోట పెద్దింట్లమ్మ వారధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో పూర్తయిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్‌ను అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముంగర నరసింహారావు, సర్పంచ్ జయమంగళ కాసులు, వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, మల్లికార్జున, శ్రీనివాసరావు, బద్రి రాజు, జయమంగళ వెంకటేశ్వరరావు సైదు కామేష్, సాయి, బాలు, నీలాద్రి, యేసు రాజు, కొండలు, సురేష్, నబిగారి వీరయ్య, బాబురావు, శేషారావు, నాగార్జున, గాంధీ, రాజశేఖర్, నరసింహస్వామి, నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

నిబంధనలకు అనుగుణంగా అంబేడ్కర్ జయంతి

గుడివాడ టౌన్: ఎన్నికల నిబంధన అమలులో ఉన్నందున అంబేడ్కర్ జయంతి పార్టీలకు అతీతంగా నిర్వహించాలని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అంబేడ్కర్ జయంతి వేడుకలలో పాల్గొనదలచిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు జైబీమ్ జెండాలు, జైబీమ్ కండువాలు వినియోగించాలన్నారు. ఏ ఒక్కరూ పార్టీ జెండాలు వాహనాలకు కట్టడం గాని చేతపట్టడం గాని చేయొద్దన్నారు. అలా చేస్తే ఎన్నికల నియామవళి ప్రకారం ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థికి ఇబ్బంది కలుగుతున్నందున నిబంధనలకు అనుగుణంగా జయంతి వేడుకలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యేషయ్య, నాయకులు సీహెచ్ జోషి, నారాయణ, రవికుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

గుడివాడరూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఈనెల 14న ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని నందివాడ ఎస్ఐ ఎన్.చంటిబాబు కోరారు. స్థానిక నందివాడ పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని పలు గ్రామాల అంబేడ్కర్ కమిటీ సభ్యులతో శుక్రవారం అంబేడ్కర్ జయంతి నిర్వహణ, ఎన్నికల నిబంధనలు పాటించే అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున అంబేడ్కర్ జయంతి వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం అంబేడ్కర్ జయంతి నిర్వహించే గ్రామాల్లోని పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ర్యాలీలు, డీజే బాక్స్‌ల ఏర్పాటుకు అనుమతి లేదని తెలిపారు. మైక్‌కు పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పామర్రు: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ అరుణ కుమారి శుక్రవారం తెలిపారు. స్థానిక కళాశాలలో ఆమె మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 35 మందికి 24 మంది ఉత్తీర్ణులై 69 శాతం మంది పాసైనట్లు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరంలో 33 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించి 45 శాతం వచ్చిందన్నారు. ద్వితీయ ఏడాది ఎంపీసీలో కె ప్రసన్నకుమార్ 909 మార్కులు సాధించాడని తెలిపారు. బైపీసీలో కీర్తి 828 మార్కులు, సీఈసీలో 818 ఎస్.రవితేజ సాధించారన్నారు. గణితం, కెమిస్ట్రీ, తెలుగు, సంస్కృతం తదితరాల్లో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

గుడివాడ టౌన్: ఇంటర్మీడియట్ పరీక్షల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించారని శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కొల్లిపల్లి రిషిత (466/470), కొవ్వాడ రేష్మశ్రీ మహాలక్ష్మి (435/440), ఉమ్మడి సింగు హంసప్రియ (435/440), రెండో సంవత్సరం పరీక్ష ఫలితాల్లో గాజుల వంశీప్రియ (987/1000), గోపిశెట్టి తనుశ్రీ (984/1000) మార్కులు సాధించి రికార్డు సృష్టించారని ఆయన పేర్కొన్నారు.

503 మందికి ఆరోగ్య పరీక్షలు

కైకలూరు: ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వరహాపట్నం హెల్త్ సెంటర్ వద్ద 503 మందికి వైద్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. శీతనపల్లి పీహెచ్‌సీ డాక్టర్ ఈ.అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రం ఆస్పత్రికి చెందిన డాక్టర్లు బ్రహ్మయ్య, రామారావు, జగదీష్ చిన్నపిల్లల వ్యాధులు, జనరల్ పరీక్షలు, కంటి పరీక్షలు చేశారు. ఎంపీహెచ్‌ఈఓ జి.శ్రీనివాసరావు, పీహెచ్‌ఎన్ కనకదుర్గ, ఎంపీహెచ్‌ఎస్ కె.తాతారావు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ముదినేపల్లి రూరల్: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై మండలంలోని పెదగొన్నూరు, వణుదుర్రు గ్రామాల్లో కళాజాత ప్రదర్శనలు శుక్రవారం జరిగాయి. ఎన్నికల అధికారి ఆదేశానుసారం ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ ప్రదర్శనలు ఇస్తున్నట్లు ఏలూరుకు చెందిన కళాకారులు వై.వీరయ్య, వై.రవితేజ తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ముదినేపల్లి రూరల్: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎల్వీ సత్యనారాయణ అన్నారు. మండలంలోని ప్రధానమైన పోల్‌రాజ్ పంట కాలువకు విడుదల చేసిన తాగునీటి ప్రవాహాన్ని ఎస్ఈ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తాగునీటి అవసరాలకు మాత్రమే కాలువకు నీటిని విడుదల చేసినందున మంచి నీటి చెరువులు మాత్రమే నింపాలన్నారు.

నీటి విడుదల ఏర్పాట్ల పరిశీలన

మండవల్లి: మండలంలోని లోకుమూడిలో నీటి విడుదలను ఏలూరు జిల్లా జెడ్పీ సీఈఓ సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ శుక్రవారం పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. లోకుమూడి పంచాయతీ పరిధిలో పోల్‌రాజ్ కెనాల్ నుంచి తాగునీటి చెరువులకు తాగు నీటి అవసరాల నిమిత్తం నీటి విడుదల ఏర్పాట్లను పరిశీలించారు.

అభివృద్ధి, సంక్షేమానికి మరో అవకాశం ఇవ్వండి



యలమర్రులో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



చెన్నువానిపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

ఎమ్మెల్యే అనిల్‌కుమార్

యలమర్రు(పెదపారుపూడి): రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమానికి పెద్ద పీట వేసి పేదల అభ్యున్నతికి కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇచ్చి గెలిపించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని యలమర్రు ఎస్సీ కాలనీలో శుక్రవారం ఇంటింటికీ మన కైలే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో మహిళలు ఎమ్మెల్యే పెద్ద స్వాగతం పలికి మంగళ హారతులు ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలం ఇవ్వడమే కాకుండా రిజిస్ట్రేషన్ చేసి ఘనత దేశ చరిత్రలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి జరగలాంటే మరోసారి వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడాలన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే అర్హత వైఎస్సార్ సీపీకే ఉందన్నారు. చంద్రబాబు మాదిరిగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించటం జగన్‌కు అలవాటు లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ వెలగల పద్మ, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మూల్పూరి హరీష, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు వాకా నాగలక్ష్మీ భవాని, వైఎస్సార్ సీపీ నాయకులు కంభం డేవిడ్, గోళ్ల వెంకటేశ్వరరావు, కాటూరి అశోక్, తుమ్మపూడి సుధీర్, చిరువోలు రాజేష్, మూల్పూరి నరేంద్ర, చీకుర్తి వరప్రసాద్, మూల్పూరి నరేంద్ర, చిగురుపాటి శ్రీధర్, రాజబోయిన కోటయ్య, తుమ్మల కోటేశ్వరరావు, దొండపాటి రాంబాబు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలి

పామర్రు: పేదరిక నిర్మూలన జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు టౌన్‌లోని చెన్ను వానిపురంలో శుక్రవారం 'మన ఇంటికి మన కైలే' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతిఒక్కరినీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు పేదరికం తగ్గి ఆర్థిక స్థితి మంతులు కావాలాన్నదే జగనన్న ధ్యేయం అని అన్నారు. సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ అందించి వారి ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేశామన్నారు. ప్రతి ఇంటికీ మేలు జరిగిందన్నారు. మేలు జరిగితేనే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి పామర్రు ఎమ్మెల్యే తనను, మచిలీపట్నం ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. తొలుత స్థానికంగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

సీఎం జగన్‌కు మద్దతు తెలపాలి

గుడివాడరూరల్: సంక్షేమ పాలన అందించి, పేదల కోసం నిరంతరం పని చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ మద్దతుగా నిలిచి గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ని గెలిపించాలని గుడివాడ మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండలంలోని లింగవరంలో మూడో రోజు శుక్రవారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి మద్దతుగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై తమ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, ఏఎంసీ డైరెక్టర్లు చుక్కా నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు శాయిన నాగబాబు, కండవల్లి రవికుమార్, లింగవరం గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



లింగవరంలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

పోలీసుల కవాతు

మండవల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు, సాయుధ దళాలతో కైకలూరు రూరల్ సీఐ కృష్ణకుమార్, మండవల్లి ఎస్సై రామచంద్రరావు ఆధ్వర్యంలో మణుగునూరు, పెనుమాకలంక, పులపర్రు గ్రామాల్లో శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు. సీఐ కృష్ణకుమార్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వారి ఓటు హక్కును, స్వేచ్ఛగా, వినియోగించుకోవాలన్నారు.

పేదల పెన్నిధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



కోమర్రులో ఎన్నికల ప్రచారం చేస్తున్న దూలం స్వాతి, నాయకులు

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలోని పేదల పాలిట సీఎం జగన్ పెన్నిధి లాంటి వారని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని కోమర్రులో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వైఎస్సార్ సీపీ తరపున శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావడానికి సహకరించాలని కోరారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, నాయకులు పాల్గొన్నారు.



వేమవరప్పాడులో ఓట్లు అభ్యర్థిస్తున్న వీరాకుమారి

అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

కైకలూరు: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి కోరారు. వేమవరప్పాడు గ్రామంలో ఆమె ఇంటింట ప్రచారం చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ నున్న రాంబాబు, ఉప సర్పంచ్ జాజుల రాజు, జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ రఫీ, గోపవరం సర్పంచ్ ఉలిసి వసంతకుమారి, నాయకులు నారాయణ,నాగు, గాలిబ్‌బాబు, కన్నా రమేష్, పెద్దిరాజు, విమల్ పాల్గొన్నారు.